క్లుప్తంగా

బాషాను పరామర్శించిన మంత్రి మేరుగు



బాషాను పరామర్శిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున, చందన్‌నాగ్

చీమకుర్తి: వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి, కో ఆప్షన్ మెంబర్ షేక్ ఖాదర్‌బాషాను జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున, ఆయన తనయుడు చందన్‌నాగ్ శనివారం పరామర్శించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన సందర్భంగా ఖాదర్‌బాషా అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకుని చీమకుర్తిలోని బాషా ఇంటికెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం గురించి ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, స్థానిక నాయకులు మంత్రి వెంట ఉన్నారు.

నగరంలో ఎస్పీ ఆకస్మిక తనిఖీ



చర్చిసెంటర్‌లో పోలీసు అధికారులతో ఎస్పీ

ఒంగోలు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాయిదాడి జరిగిన నేపథ్యంలో నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ శనివారం రాత్రి ఆకస్మికంగా పర్యటించారు. స్థానిక చర్చిసెంటర్, తదితర ప్రాంతాలను సందర్శించి పోలీసు అధికారులు, సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు.

విద్యార్థులు టెక్నాలజీపై పట్టు సాధించాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ కృష్ణప్రసాద్

ఒంగోలు సెంట్రల్: విద్యార్థులు టెక్నాలజీపై పట్టు సాధిస్తే మంచి ఉద్యోగాలు సాధించవచ్చని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.కృష్ణప్రసాద్ అన్నారు. స్థానిక క్విజ్ కాలేజీలో శనివారం సీఎస్సీ విద్యార్థులకు ఆటోమోటా ఇన్ ఇన్ఫినిట్ సీక్వెన్సెస్ అండ్ ట్యూరింగ్ మెషీన్స్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ నిడమానూరి కళ్యాణ్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ హనుమంతరావు, విభాగాధిపతి డాక్టర్ డి.బుజ్జిబాబు, కో కన్వీనర్ నిడమానూరు శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గృహ ప్రవేశంలో పాల్గొన్న మారం



గృహప్రవేశంలో పాల్గొన్న మారం వెంకారెడ్డి

చీమకుర్తి: చీమకుర్తికి చెందిన ఎం.విజయ్‌భాస్కర్ నూతన గృహ ప్రవేశానికి వైఎస్సార్ సీపీ అద్దంకి పరిశీలకుడు మారం వెంకారెడ్డి అతిథిగా హాజరయ్యారు. విజయభాస్కర్‌కు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటా



ఆర్యవైశ్య సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

- ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మేరుగు నాగార్జున
- ఆర్యవైశ్యులను కించపరిచిన చరిత్ర చంద్రబాబుది : కుప్పం ప్రసాద్

నాగులుప్పలపాడు : ఆర్యవైశ్యులు వివాదాలకు తావులేకుండా సమాజ సేవకు ముందుంటారని, అలాంటి సున్నిత మనస్తత్వం కలిగిన వారికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున అన్నారు. మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలోని ఆర్యవైశ్య మండపంలో శనివారం రాత్రి నిర్వహించిన నాగులుప్పలపాడు మండల ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి నాగార్జున ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో వాసవీ క్లబ్ సేవలను చాలా మంది ఉపయోగించుకున్నారన్నారు. వ్యాపారం తప్ప ఎలాంటి వివాదాలు లేకుండా మృదుస్వభావం కలిగిన ప్రజలుగా ఆర్యవైశ్యులు ఉంటారన్నారు. ఆర్యవైశ్యులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. తనకు మాజీమంత్రి శిద్దా రాఘవరావు ఆశీసులు ఉన్నాయని, ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా ఆర్యవైశ్యులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. తనకు సంతనూతలపాడు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అవకాశం కల్పించి ప్రజా సేవ చేసేందుకు తోడ్పడాలని మంత్రి మేరుగు కోరారు. కనపర్తి గ్రామస్తులు చెప్పిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని, ఎల్లప్పుడూ ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని తెలిపారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ కుప్పం ప్రసాద్ మాట్లాడుతూ కిరాణా షాపుల్లో గంజాయి అమ్ముతున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం సబబుకాదన్నారు. వైశ్య సామాజికవర్గానికి చెందిన కొణిజేటి రోశయ్యకు వైఎస్ రాజశేఖరరెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. ఆంధ్ర రాష్ట్రం సాధించిన పొట్టి శ్రీరాములు పేరు నెల్లూరు జిల్లాకు పెట్టాలని చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడూ ఎన్నిసార్లు కోరినా చేయలేకపోతే.. కొణిజేటి రోశయ్య అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చొరవతో నెల్లూరు జిల్లాకు ఆ పేరు పెట్టడం జరిగిందన్నారు. ఆర్యవైశ్యులను కించపరిచే చింతామణి నాటకం ఆపమని కోరిన వెంటనే ఎవరి మనోభావాలు దెబ్బతినకూడదని ఆ నాటక ప్రదర్శనను నిలిపివేసి ఆర్యవైశ్యుల మనసు దోచుకున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది వైశ్యులకు రాజకీయంగా అవకాశం కల్పించి ఉన్నతికి సీఎం జగన్ పాటుపడ్డారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, పోతుల సురేష్, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనగంటి పిచ్చిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, జేసీఎస్ జిల్లా కన్వీనర్ పాలడుగు రాజీవ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, శాలివాహన, హౌసింగ్ కార్పొరేషన్ల స్టేట్ డైరెక్టర్లు పేరాల చెన్నకేశవులు, కొలకలూరి విజయ్‌కుమార్, మాదాసు రాంబాబు, మద్దిసాని నాగేశ్వరరావు, కొణిజేటి సురేష్, ఎంపీటీసీ మున్నంగి వెంకట్రావు, పోలినేని కోటేశ్వరరావు, రంజీత్, తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం చేస్తున్న బాలినేని శచీదేవి

అభివృద్ధికి పట్టం కట్టండి

- వైఎస్సార్ సీపీని గెలిపించండి
- ఎన్నికల ప్రచారంలో బాలినేని శచీదేవి, శ్రీకావ్య

ఒంగోలు: అభివృద్ధికి పట్టం కట్టి వైఎస్సార్ సీపీని మళ్లీ గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి, కోడలు శ్రీకావ్య ప్రజలను కోరారు. శనివారం ఉదయం స్థానిక 37వ డివిజన్‌లోని గాంధీనగర్ 5వ లైనులో మహిళలతో మమేకం–స్త్రీ శక్తితో శచీదేవి కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సుజాతనగర్ 1వ లైను వద్ద నుంచి శ్రీకావ్య ప్రచారం నిర్వహించగా, ప్రతి ఇంటి వద్ద అపూర్వ ఆదరణ లభించింది. వృద్ధులు, దివ్యాంగులతో కలిసి కూర్చుని వారి అభిప్రాయాలను ఆమె స్వీకరించారు. కోతలు కోసేవారి కన్నా ఆదుకునే మనస్సే మిన్న అని, అందువలన ఎవరు ఎన్ని తప్పుడు హామీలిచ్చినా మోసపోకుండా.. చెప్పిన వాటిని అమలుచేసే మనస్తత్వం ఉన్న వైఎస్సార్ సీపీకే తాము ఓటు వేస్తామంటూ పలువురు ప్రజలు శచీదేవికి తెలిపారు. కట్టగట్టుకుని ఒక్క జగన్‌పైకి అందరూ వస్తున్నారని, అందరికీ తగిన గుణపాఠం చెప్పేలా ప్రతిఒక్కరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. అనంతరం శచీదేవి, శ్రీకావ్య మీడియాతో మాట్లాడుతూ నూతనంగా ఓటు హక్కు పొందిన వారు మొదలు.. నడవలేక మంచంలో ఉన్న వృద్ధులు సైతం జగన్‌కే తమ ఓటు అంటూ చెబుతుంటే ఆనందంగా ఉందన్నారు. తాము మంచి చేసిన వారిని విశ్వసిస్తామని, అంతే తప్ప అసత్య ప్రచారాన్ని నమ్మేది లేదంటూ ప్రజలు చెప్పడం సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. ప్రజలు చైతన్యం కానంత వరకు ఎవరు ఏది చెప్పినా చెల్లుబాటు అవుతుందన్నారు. కానీ, ప్రస్తుతం ప్రజలు చైతన్యవంతమై వారికి ఏ నాయకుడు కావాలో వారే డిసైడ్ చేస్తున్నారన్నారు. వాసన్న చేసిన అభివృద్ధిని వివరిస్తూ తాము ఓట్లను అభ్యర్థిస్తున్నామని, ప్రజల నుంచి వస్తున్న స్పందన బాగుందని అన్నారు. నవరత్నాల పథకాలు తమను ఆర్థికంగా కోలుకునేలా చేశాయంటూ ఒక్కో కుటుంబం ఒక్కో రకంగా వారికి జరిగిన మేలు గురించి వివరిస్తుంటే వారి గుండె లోతుల్లో వైఎస్సార్ సీపీ పట్ల గూడుకట్టుకున్న విశ్వాసం కనిపిస్తోందన్నారు. వారి వెంట 37వ డివిజన్ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గునుపాటి వెంకారెడ్డి, ఇన్‌చార్జి గోలి తిరుపతిరావు, మహిళా విభాగం జిల్లా, నగర అధ్యక్షులు తమ్మినేని మాధవి, చింతగుంట్ల సువర్ణ, మేదర కార్పొరేషన్ చైర్మన్ కేతా లలిత నాంచారమ్మ, 39వ డివిజన్ కార్పొరేటర్ లక్ష్మీకోటేశ్వరమ్మ, సేవాదళ్ నగర అధ్యక్షుడు వల్లెపు మురళి, కొప్పోల్ల విజయభాస్కర్, మోహన్, ప్రసన్న, వీరారెడ్డి, వీరమ్మ, దుగ్గిరెడ్డి ఆంజనేయరెడ్డి, అబ్దుల్లా, దొంతుల కిషోర్‌నాయుడు, గంటా రమ్య, సుజాత, ప్రవల్లిక, రాజీ, భవాని తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే సరికొత్త మార్పు

- మంత్రి మేరుగు నాగార్జున తనయుడు మేరుగు చందన్‌నాగ్



ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్న మేరుగు చందన్‌నాగ్

చీమకుర్తి రూరల్ (చీమకుర్తి): వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో మంచి దిశగా సరికొత్త మార్పు సాధ్యమైందని, మరోసారి అధికారంలోకి వస్తే మరెంతో మార్పు కనిపిస్తుందని మంత్రి మేరుగు నాగార్జున తనయుడు మేరుగు చందన్‌నాగ్ అన్నారు. చీమకుర్తి మండలంలోని అగ్రహారం, బండ్లమూడి, నేకునంబాదు, ఎస్సీకాలనీలో గడపగడపకు మన నాగార్జున అన్న కార్యక్రమంలో భాగంగా శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ మేరుగు నాగార్జునను, బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రతి గ్రామంలో సమస్యలు తెలుసుకుని మన ప్రభుత్వం రాగానే పరిష్కారం దిశగా అన్ని పనులు పూర్తి చేస్తామని చెప్పారు. మన జగనన్న ప్రభుత్వంలో మనం అన్నీ చేయించుకోవచ్చన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా..? వాటి వల్ల మీకు లబ్ధి చేకూరితేనే వైఎస్సార్ సీపీకి ఓటేయండి అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్న మాటలను మేరుగు చందన్‌నాగ్ గుర్తుచేశారు. సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరిన సందర్భంగా అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్ సీపీని గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవరపల్లి వెంకటలక్ష్మి, రామారావు, యానం శేషిరెడ్డి, సర్పంచ్ హరిబాబు, డేవిడ్, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, కూడలి మాలకొండయ్య, చీదర్ల శేషు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఒంగోలు కిమ్స్‌లో అరుదైన శస్త్ర చికిత్స

ఒంగోలు సెంట్రల్: స్థానిక కిమ్స్ హాస్పిటల్లో శనివారం అరుదైన శస్త్రచికిత్స నిర్వహించినట్లు కిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ టి.శ్రీహరిరెడ్డి తెలిపారు. స్థానిక వైద్యశాలలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ వివరాలు వెల్లడించారు. యర్రగొండపాలెం నియోజకవర్గానికి చెందిన ఒక మహిళ అనారోగ్య సమస్యతో బాధపడుతూ కిమ్స్‌కు రాగా, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ అశోక్‌కుమార్ వేములపాటి పరీక్షించి ఆమె 'ఆచలాసియా కార్డియా' అనే అరుదైన రుగ్మతతో బాధపడుతున్నట్లు గుర్తించారు. ప్రత్యేక పరికరాలతో రోగనిర్ధారణ చేసి పెద్ద నగరాలలో మాత్రమే అందుబాటులో ఉంటే 'పేరోరల్ ఎండోస్కోపిక్ మయోటోమి'(పీఓఈఎం).. అనగా అన్నవాహికలో దుస్సంకోచాలు వంటి కండరాల సమస్య వలన కలిగే మ్రింగుట రుగ్మతకు చేసే చికిత్సను తక్కువ ఖర్చుతో చేసినట్లు చెప్పారు.



వివరాలు వెల్లడిస్తున్న కిమ్స్ సూపరింటెండెంట్ శ్రీహరిరెడ్డి, పక్కనే చికిత్స పొందిన మహిళ

నియోజకవర్గాలకు ఈవీఎంలు తరలింపు

- ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



నియోజకవర్గాలకు ఈవీఎంల పంపిణీ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: ర్యాండమైజేషన్ ప్రకారం ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)లను ఆయా నియోజకవర్గాలకు తరలింపు ప్రక్రియ శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ మామిడిపాలెం ఈవీఎం గోదాము వద్ద ప్రారంభించారు. ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ర్యాండమైజేషన్ అయిన ఈవీఎంల తరలింపును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ శుక్రవారం రాజకీయ పార్టీల సమక్షంలో నిర్వహించి ఆ మేరకు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్‌లకు పంపుతున్నామన్నారు. ఆదివారం జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను తరలిస్తామన్నారు. మొత్తం ప్రక్రియ సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నామన్నారు. వివరాలను క్యూ ఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి ఈఎంఎస్ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేస్తున్నామన్నారు. అనంతరం వాటికి కొత్త నంబర్లు కేటాయించి పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య ఆయా నియోజకవర్గాల్లోని తాత్కాలిక స్ట్రాంగ్ రూములకు తరలిస్తామన్నారు. ఈవీఎంలు తరలించే వాహనాలకు జీపీఎస్ అనుసంధానం ఉంటుందన్నారు. తర్వాత రెండో విడత ర్యాండమైజేషన్ నిర్వహించి పోలింగ్ కేంద్రాల వారీగా ఈవీఎంలను పంపుతామన్నారు. దీనిలో డీఆర్ఓ శ్రీలత, ఎన్నికల విభాగం అధికారి శ్రీనివాసరావు, వైఎస్ఆర్ సీపీ ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్ పాల్గొన్నారు.

సీఎంపై దాడిని ఖండించిన కుప్పం

ఒంగోలు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై శనివారం బస్సు యాత్రలో జరిగిన రాయిదాడిని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ ఖండించారు. ప్రజల సంక్షేమం కోసం పర్యటిస్తున్న సీఎంపై దాడి చేయడం దారుణమని అన్నారు.

పరిచయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



పరిచయ కార్యక్రమానికి స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ అంజిరెడ్డి, రాఘవరావు, నాయకులు

కొత్తపట్నం: కొత్తపట్నంలో ఈ నెల 16వ తేదీ వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డితో మండల ప్రజలతో నిర్వహించనున్న పరిచయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చెరుకూరి వీరరాఘవరావు కోరారు. కార్యక్రమం నిర్వహించే స్థలాన్ని శనివారం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ వాయల మోహన్‌రావు, శంకర్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు బంకా శ్రీధర్, యూత్ అధ్యక్షుడు ద్వారం నాగరాజు, తంబి కాంతారావు, పురిణి శ్రీనుతో కలిసి వీరరాఘవరావు పరిశీలించారు. కొత్తపట్నం గ్రామంలో చంద్రమౌళి పెట్రోలు బంక్ పక్కన స్థలాన్ని ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అంజిరెడ్డి మాట్లాడుతూ సుమారు 6 వేల మంది హాజరయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయడానికి స్థలాన్ని పరిశీలించామన్నారు. మండల స్థాయిలో జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, పంచాయతీ సర్పంచ్‌లు, బూత్ కన్వీనర్లు, గృహసారథులు, అభిమానులు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో బట్టు ప్రభాకర్, తంబి సురేష్, తంబి వెంకటేశ్వర్లు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి వేడుకలు ప్రారంభం

ఒంగోలు మెట్రో: స్థానిక సీతారామపురం, మామిడిపాలెం కొండ అయిన రామగిరిపై కొలువైన సీతారామస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సీతారామస్వామి దేవాలయ సేవా సమితి ఆధ్వర్యంలో పంచాహ్నిక దీక్షతో ప్రారంభమైన ఈ వేడుకలు ఈ నెల 17వ తేదీ వరకు ఐదురోజుల పాటు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఆదేవిధంగా శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ ఆధ్వర్యంలో కలశ శోభాయాత్ర ఘనంగా ప్రారంభమైంది. కేశవస్వామిపేట ప్రసన్నచెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో స్వామి పుష్కరిణి వద్ద ఆలయ అర్చకులు పరాంకుశం రామనాథచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పుష్కరిణి నుంచి 108 కలశాలతో అభిషేక జలం తీసుకుని మహిళలు, అయోధ్య బాలరాముని చిత్రపటం తీసుకుని శ్రీరామనామాలు చదువుతూ పెద్ద సంఖ్యలో భక్తులు భగీరథ సెంటర్, వేప అంకమ్మతల్లి, వరాలనాగేంద్ర స్వామి ఆలయం మీదుగా సీతారామపురం రామగిరి చేరారు. ఆలయ అర్చకులు ముప్పాళ్ల రాంబాబు, వాకాని కోదండ రాంబాబులు సీతారామలక్ష్మణ హనుమాన్ మూలవిరాట్లకు ఆ జలంతో అభిషేకం నిర్వహించారు. భక్తులు శ్రీరామ మహామంత్ర పఠనంతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. గోలి తిరుపతిరావు, లక్ష్మీకోటేశ్వరమ్మ దంపతులు, ఆలయ సేవా సమితి గౌరవాధ్యక్షుడు శింగంశెట్టి శివరామకృష్ణ, అధ్యక్షుడు మొగిలి ఆనందరావు, కార్యదర్శి మద్దులూరి శ్రీనివాసులు, శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

కొత్తపట్నం: ఒంగోలు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, అందుకు అందరూ సహకరించాలని ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి అన్నారు. మండలంలోని గవళ్లపాలెంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మే నెలలో జరిగే ఎన్నికల్లో మరోసారి బాలినేని శ్రీనివాసరెడ్డిని ఒంగోలు ఎమ్మెల్యేగా, ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వచ్చాయని, అవి మళ్లీ ఐదు సంవత్సరాలు అందాలంటే రెండోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేసుకోవాలని కోరారు. ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలు అందుకున్న వారంతా ఆనందం వ్యక్తం చేశారు. జగనన్న వస్తేనే మళ్లీ మాకు ఈ పథకాలు ఉంటాయని, తామంతా ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేస్తామని సంతోషంగా చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి యల్లమందారెడ్డి, మాజీ ఎంపీపీ వాయల మోహన్‌రావు, శంకర్‌రెడ్డి, సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, వెంకటనారాయణ, తాతా నాంచార్లు పాల్గొన్నారు.

కరవదిలో నాలుగో రోజు బ్రహ్మోత్సవాలు

ఒంగోలు రూరల్: మండలంలోని కరవది గ్రామంలోని దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా 133వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నాలుగో రోజు ఘనంగా జరిగాయి. సీతారామస్వామి, వేణుగోపాలస్వామి, రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను దేవస్థాన ఈవో వెలగం శ్రీనివాస్, రంగయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం ఉదయం 8 గంటలకు స్వామివారి గ్రామోత్సవం, రాత్రి 8 గంటలకు హంస, భృంగి, పొన్నమాను వాహన సేవలు జరిగాయి. అనంతరం రాత్రి సరస్వతి నాట్యమండలి సత్యహరిశ్చంద్ర వారణాసి సీన్ ప్రదర్శించారు. దేవస్థానాల్లో ఎన్.హనుమాచార్యులు, ఎన్‌వీఎస్ రఘుపతి, ఎన్.కేశవాచార్యులు. టి.వి.సుబ్బారావు పూజా కార్యక్రమాలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానాన్ని విద్యుత్ దీపకాంతులతో అలంకరించారు.

భారత రాజ్యాంగ పరిరక్షణపై చర్చావేదిక

ఒంగోలు సెంట్రల్: భారత రాజ్యాంగ పరిరక్షణకు రాజ్యాంగంలోని ప్రజాస్వామిక, లౌకిక ఆదేశిక సూత్రాల పరిరక్షణకు ప్రజలు ముందుకు రావాలని వక్తలు అన్నారు. స్థానిక మల్లయ్య లింగం భవన్‌లో శనివారం అంబేడ్కర్ జయంతి, కారల్ మార్క్స్, భగత్ సింగ్, చండ్రా రాజేశ్వరరావు వర్ధంతి సభలు నిర్వహించారు. శాస్త్రీయ, సామ్యవాద అధ్యయన వేదిక ఒంగోలు కన్వీనర్ ఎం.వెంకయ్య అధ్యక్షత వహించారు. భారత రాజ్యాంగ పరిరక్షణ–నేటి భారతదేశం అనే అంశంపై చర్చించారు. వీక్షణం పత్రిక ఎడిటర్ వేణుగోపాల్, ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిరెడ్డి హనుమంతారెడ్డి, అంబేడ్కర్‌వాదులు, వామపక్ష అభిమానులు పాల్గొన్నారు.

ఇరుపార్టీల నాయకులపై బైండోవర్ కేసులు

మద్దిపాడు: మండలంలోని అన్ని గ్రామాల్లో టీడీపీ, వైఎస్సార్ సీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ వి.మహేష్ తెలిపారు. రాబోయే ఎన్నికల సందర్భంగా ఎక్కడా గొడవలు జరగకుండా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో గొడవలు రేకెత్తించేందుకు అవకాశం లేకుండా ఆయా పార్టీల నాయకులపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. గొడవలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యతను నాయకులు తీసుకోవాలని కోరారు. మొత్తం మండలంలో నాలుగు వందల మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. గ్రామాల్లో నిరంతర గస్తీ ఉంటుందని, అందువలన ప్రజలు ఎటువంటి ఘర్షణకు తావులేకుండా ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఎటువంటి ఘర్షణలు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత నాయకులు తీసుకోవాలని, ఘర్షణలు చోటుచేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరికలు జారీ చేశారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE: RANGA REDDY DISTRICT: AT L.B.NAGAR.
G.W.O.P.No. 25 OF 2024

Between:
Kunchala Koteshwar Rao ...Petitioner
AND
T. Balakotaiah & 4 Others ....Respondents
To
ALL CONCERNED ..Defendant No.5.

That the above petition has filed by the above named Petitioner/Guardian U/s.7,10 & 25 of Guardian and Wards Act.1860 seeking for permission from the above mentioned Hon'ble Court to appoint the said Petitioner as Guardian for the person and properties of the said Minors (Master T. Eshwar is the son of T.Balakotaiah aged about 12 years and Master Thanneru Shiva Karthik is the son of T. Balakotaiah aged about 10 years) to look after their welfare and also to manage their properties i.e. Schedule A to D properties and permit the petitioner to payments of loans and closer of loan amounts of covered in Schedule A, C and D properties. Any Concerned person or persons claiming below scheduled properties of above named Minors may present before above said Court on **30-04-2024 at 10:30 AM** along with related documents or else this Hon'ble Court may take appropriate steps for further proceedings as per law.

SCHEDULE OF PROPERTY-A

All that piece and parcel of land bearing Plot No.379 PART, admeasuring 200 Sq.yards or 167.23 Square Meters, in Sy.No.76 part, Situated at INJAPUR VILLAGE, Abdullapurmet Revenue Mandal, R.R.District., and bounded by:North: Plot No.380, South: Plot No.379 Part, East: 40 ft. Wide Road, West: Plot No.423.

SCHEDULE OF PROPERTY-B

All that piece and parcel of Agriculture Dry Land admeasuring Ac.01-18.1/4 cents out of Ac.03.00 cents in Sy.No.225/3, Santhanuthalapadu Village Sy.No.225 extent Ac.07-17 Cents R.O.R, after subdivision in sy.No.225/3, Situated at Gangavaram Village, Santhanuthalapadu Revenue Mandal, Bapatla District. Andhra Pradesh, and bounded by: East: Land of Tanneru Ramaiah & Kunchala Venkateswarlu, South: Land of Tanneru Ankamma, West: Land of Tanneru Ramanamma, North: Land of Tanneru Nageshwara Rao (Pallamalli Nageshwara Rao)

SCHEDULE OF PROPERTY-C

All that piece and parcel of Agriculture Dry Land admeasuring Ac.00-59.1/4 cents southern side of out of Ac.2.37 cents in Sy.No.225/2, Santhanuthalapadu Village Sy.No.225 extent Ac.07-17 Cents R.O.R, after subdivision in sy.No.225/2, Situated at Gangavaram Village, Santhanuthalapadu Revenue Mandal, Bapatla District. Andhra Pradesh, and bounded by: East: Land of Maddirala Koteshwara Rao & Kunchala Venkaiah & Others, South: Land of Vendee (i.e, Tanneru Shalini), West: Land of Tanneru Ramanamma, North: Land of Vendor(i.e.,Vallepu Nageshwara Rao)

SCHEDULE OF PROPERTY-D

Gold Loan taken by T.SHALINI (Late) her gold ornaments in Canara Bank, Vanasthalipuram Branch, Ranga Reddy District, Under Loan A/c.180182344875 dated 24-05-2023 the particulars of her gold ornaments in the bank:-

Sr.No.	Description of Gold Items Pledged	Gross Weight in Grams	Net Weight in Grams
1)	Long Chain-1	44.30	38.00
2)	Necklace-1	33.00	28.00
3)	Bracelet-1	10.40	9.00
4)	Chains-3	31.10	27.00
5)	B.B Chain-1	25.70	17.00
6)	Rings-4	25.70	20.00
7)	TopsJunki Mati-2	9.90	8.00
8)	Hanging mati-2	10.80	9.00
Total No of ItemsWeight	15	Total 190.90	156.00

//BY THE ORDER OF THE HON'BLE COURT//
Sd/- D.ANANTHA KUMAR., M.SRINIVASA RAO, ADVOCATES,
Cell No.9393288506., Cell No.9963103956, Counsel for the Petitioner.